నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 24 | నవంబర్ | 2025 | పేజీలు : 17


# ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీ



క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలి

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం ఉదయం నాయిని విశాల్ ఫౌండేషన్, క్రెడాయి వరంగల్, తెలంగాణ రన్నర్స్, కియాన్ ఇన్ ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్ మిగతా 2లో..

## గోవిందరాజు,పగిడిద్దరాజుల గద్దెలు పున: ప్రతిష్ఠాపన



4లో..




## మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి మండలం ములుకనూరు లో మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

4 లో



## ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు వెళుతుంది

కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ఆశీర్వాదం అందించాలి

రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

2 లో






## మహిళ సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

మహిళ సంఘాలకు 26 కోట్లు వడ్డీ లేని రుణాలు

మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్, దుకాణాలకు అనుమతి

రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క





# ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీ

**మారథాన్ పోటీ నిర్వహణతో దేశవ్యాప్తంగా జిల్లా ఖ్యాతి**
**విజయ డెయిరీకి పూర్వవైభవం తీసుకువస్తాం**
**రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



మొదటి పేజీ తరువాయి..

–2025ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో హాఫ్ మారథాన్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంపొందించు కోవాలన్నారు. జీవితంలో సంతోషంగా ఉండాలని, సంతోషంగా ఉంచాలని పేర్కొన్నారు. క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా కృషి







చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. హనుమకొండలో నిర్వహిస్తున్న మారథాన్ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తించాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా రాష్ట్రంలోనే 4వ క్రీడా పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు కేటాయించారని తెలిపారు. యువత, విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడి, న్యూనతకు లోనవుతున్నారని అన్నారు. మత్తు వదిలి మైదానాలకు చేరాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో క్రీడా పాలసీని అమలు చేస్తున్నారని, దీంతో రాష్ట్రంలోని వేలాది మైదానాలను క్లీన్ చేస్తున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దే విధంగా అంతర్జాతీయ కోచ్ లను తీసుకువచ్చి క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడి నుండే దేశానికి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా చేస్తామన్నారు. మారథాన్ లో పాల్గొంటున్న క్రీడాకారులు నీలిరంగు టీ షర్టులు ధరించి పరిగెడుతుంటే వరంగల్ కు బ్లూ పెయింట్ వేసినట్టు ఉందన్నారు. మారథాన్ నిర్వహణతో మంచి వాతావరణాన్ని జిల్లా నుండి రాష్ట్రానికి తద్వారా దేశానికి పరిచయం చేసినట్లయిందని అన్నారు. తాను రంజీ గేమ్స్ ఆడుతున్న సమయంలో తన తల్లిదండ్రులు ఎందుకు ఆటలాడుతున్నావని తిట్టేవారని, ఇప్పుడున్న పరిస్థితుల్లో తమ పిల్లలు



ఎందుకు ఆటలు ఆడడం లేదని తల్లిదండ్రులు బాధపడుతున్నారని అన్నారు. తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. దాదాపు 35 కోట్ల రూపాయలతో విజయ డెయిరీని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. నాయిని విశాల్ ఫౌండేషన్, ఇతర సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించినందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మారథాన్ లో పాల్గొనేందుకు వేలాదిమంది వచ్చారని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మారథాన్ నిర్వహణతో జిల్లాకు మంచి పేరు వచ్చిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా నిర్వహించేందుకు ఆసక్తి ని చూపిస్తున్నారని తెలిపారు. మారథాన్ నిర్వహణలో సహకరించిన స్పాన్సర్లకు ధన్యవాదాలు తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ ను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ప్లేయర్, మంత్రి వాకిటి శ్రీహరి రంజీ ప్లేయర్ అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఇలాంటి స్పోర్ట్స్ ఈవెంట్లు దోహదపడతాయన్నారు. మారథాన్ నిర్వహణతో జిల్లాఖ్యాతి మరింత వ్యాప్తి చెందుతుందన్నారు. సమావేశం అనంతరం 5కె మారథాన్ ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించి పరుగులో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాయల చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, క్రెడాయి ప్రతినిధులు, రాష్ట్రంలోని జిల్లాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి అథిలెట్స్ 5, 10, 21 కె రన్ మారథాన్ లో పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు వెళుతుంది

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్: ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ గార్డెన్స్ లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుట్టింటి కానుకగా మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి కార్యక్రమం చేపట్టి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సదుద్దేశ్యంతో వడ్డీ లేని రుణాలు





అందిస్తున్నామని తెలిపారు. మహిళల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇళ్ల అందిస్తున్నామని, 3500 ఇండ్లు ఈ నియోజక వర్గంలో అందించామన్నారు.మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నాని స్పష్టంచేశారు. ప్రభుత్వ పరంగా మహిళలకు పేరునే అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నామని, మీ అందరి ఆశీర్వాదం ప్రభుత్వం పై ఉండాలని తెలిపారు.ఈ రోజు గ్రామీణ ప్రాంతాల మహిళలతో పాటు వచ్చే నెల రోజుల్లో పట్టణ ప్రాంత మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని, మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో మీ ఆశీర్వాదం అందించాలని కోరుతున్నామని, ఇచ్చిన హామీలని ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని స్పష్టంచేశారు.మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసి ఒక మెగా వాట్ వరకు విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల 6 కోట్ల రూపాయలు నిధులు లభిస్తాయనిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మహిళా సంఘాలకు పాడి



పరిశ్రమలకు కృషి చేస్తామని అన్నారు. భూపాలపల్లి, మంథని నియోజక వర్గాలకు ఒకటి చొప్పున మహిళలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ జరుపుతున్నామని తెలిపారు. మహిళల పేరు మీదనే వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, మీ సేవ కేంద్రాలు, డైరీ పరిశ్రమలతో పాటు చిరు వ్యాపారాలకు కూడా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. కుందూరూపల్లి వద్ద మహిళ కోసం వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అక్కడి నుండి ఉచితం బస్సు ప్రయాణం సైతం కల్పిస్తున్నామని అన్నారుజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హులైన మహిళకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, మహిళా సమాఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సరిత, సుమలత పాల్గొన్నారు.



# భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కుడా కార్యాలయంలో భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులు,వాటి పురోగతి,సుందరీకరణ పనులతో పాటు రోప్ వే, గ్లాస్ బ్రిడ్జ్ వే ఏర్పాటు పై కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్,జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**



హనుమకొండ టౌన్, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి ఆలయ మాఢ వీధుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులు, వాటి పురోగతి,సుందరీకరణ పనులతో పాటు రోప్ వే, గ్లాస్ బ్రిడ్జ్ వే ఏర్పాటు పై కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రకాళి ఆలయం మాఢ వీధుల నిర్మాణానికి చేపట్టాల్సిన చర్యలు, సుందరీకరణ పనులు, కాకతీయ మ్యూజికల్ గార్డెన్, ఏర్పాటు చేయనున్న రోప్ వే, గ్లాస్ బ్రిడ్జి వే అంశాలను సమావేశంలో చర్చించారు. నిర్మాణ, సుందరీకరణ పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి ఆలయ మాఢ వీధుల విస్తరణ పనులకు ఉన్న అడ్డంకులను తొలగించి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా

# శత జయంతి వేడుకలు



హనుమకొండ, నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ పూలమాలవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్య సాయిబాబా చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయణించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, సత్యసాయి ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సత్య బాబా శత జయంతి వేడుకలు

**నగర సంకీర్తనలో పాల్గొన్న సాయి భక్తులు**

**అంగ రంగ వైభవంగా శ్రీ సత్యసాయిబాబా శోభాయాత్ర**

**ఆలయంలో నారాయణ సేవ**



పరకాల, నవంబర్ 23 , మేజర్ న్యూస్, పరకాల పట్టణంలోని శ్రీ సత్యసాయి బాబా దేవాలయంలో ఆదివారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయిబాబా శతజయంతి



సందర్భంగా ఉదయం బాబా కు ప్రత్యేక పూజలు చేసి నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం పరకాల ప్రధాన రహదారి గుండా భజనలు చేస్తు శోభాయాత్ర అంగ రంగ వైభవంగా నిర్వహించారు. బాబా శోభాయాత్ర తమ ఇంటి



ముందుకు రావడంతో భక్తులు బాబా కు మంగళ హారతులు ఇచ్చి కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో సాయి భక్తులు పాల్గొన్నారు. భజన కార్యక్రమం అనంతరం ఆలయంలో నారాయణ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి సాయి భక్తులు పాల్గొన్నారు.

### ఇనగాలకు శుభాకాంక్షలు తెలిపిన ఇనగాల యువసేన జిల్లా అధ్యక్షుడు భాను



హనుమకొండ, నవంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హన్మకొండ డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా



ఆదివారం ఇనగాల యువసేన జిల్లా అధ్యక్షుడు బొజ్జ భాను ఇనగాల వెంకట్రామిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



### ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో వెంకటాపురం

# మండలం దిన దిన అభివృద్ధి



వెంకటాపురం నూగూరు నవంబర్ 23 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలెం గ్రామం నుండి ఆర్ అండ్ బి రోడ్డు 90 లక్షల తోటి గోదావరి పాయ వరకు రోడ్డు భూమి పూజ వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ రోడ్డు శాంక్షన్ అవ్వడం వల్ల ప్రజలు రైతులు చాలా సంతోషంగా ఉన్నారు రైతు వారిగా పొలం పనులకు ఉపయోగపడే విధంగా ఉంటుందని అన్నారు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో



వెంకటాపురం మండలాా దిన దిన అభివృద్ధి జరుగుతుందని మండల నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పిఏసిఎస్ చైర్మన్ సిహెచ్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడ సురేష్ కొప్పుల వెంకటేశ్వర్లు గిరి ప్రసాదు చిరంజీవి వెంకటేష్ పండ జయబాబు రైతులు పాల్గొన్నారు

# ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సంకీర్త్




భూపాలపల్లి టౌన్ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా సిరిశెట్టి సంకీర్త్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పదవి బాధ్యతలు చేపట్టారు.

# మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### భీమదేవరపల్లి మండలం ములుకనూరు లో మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




భీమదేవరపల్లి, నవంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని రైతు వేదిక లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పక్షాన 18 సంవత్సరాల పైన ఉన్న మహిళలందరికీ సారే చీరలను అందిస్తుందన్నారు. సిరిసిల్ల లో నాణ్యమైన చీరలను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయించిందన్నారు. మహిళలకు ఐక్యత కి చిహ్నంగా ఈ చీరలు ఉపయోగ పడనుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్, ఆర్టీసీ బస్సులకు యజమానులవుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుంటారనే సంకల్పం తో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఎల్కతుర్తి లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని, భీమదేవరపల్లి లో కూడా త్వరలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంఎన్జే కాన్సర్ హాస్పిటల్ నుండి మండలంలో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు,కరీంనగర్ లయన్స్ క్లబ్ నుండి కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మహిళలు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలననే స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని చెప్పారు. ప్రభుత్వం ఇంటింటికి చేసిన సర్వే లో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు ఆ స్థాయికి చేరుకోవడానికి గల కారణాలు చూస్తే ఆ ఇంట్లో ఉన్నత చదువులు చదివిన వారు ఉంటేనే ఆ ఇల్లు



అభివృద్ధి చెందిందనే విషయం తేలిందన్నారు. మీరు తిన్నా తినకున్న మీ పిల్లలను మంచిగా చదివించాలని కోరారు. మహిళలుఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తరుపున అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భీమదేవరపల్లి , ఎల్కతుర్తి సెరీ కల్చర్ హబ్ గా ఉండేది దానిని పట్టు కోల్పోకుండా మరింత అభివృధి చేసేలా కృషి చేస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందని అన్నారు ఇందిరమ్మ ఉక్కు మహిళ అని, ఆమె కుటుంబాన్నే కాదు దేశాన్ని ఐక్యంగా నడిపిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్పూర్తితో మనమంతా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. భీమదేవరపల్లి , ఎల్కతుర్తి మధ్య సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, పత్తి విక్రయించేందుకు వరంగల్ ఎనుమాముల మార్కెట్ కు వెళ్లకుండా ఇక్కడే కొనుగోలు కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాలు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టీ సారే అందించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆరోగ్యంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో సెరికల్చర్ యూనిట్లను మహిళా సమాఖ్యల ద్వారా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలు వరి ధాన్యం కొనుగోలు మాత్రమే చేసేవారని, కానీ ఇప్పుడు మహిళలకు ప్రత్యేక గుర్తింపు రావాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నాణ్యతతో చీరలను తయారు చేయించి అందిస్తుందన్నారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మహిళలు భిన్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మహిళల కోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ , వైస్ చైర్మన్ స్రవంతి, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గోవిందరాజు,పగిడిద్దరాజుల గద్దె లు పునః ప్రతిష్ఠాపన



తాడ్వాయి నవంబర్ 23మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర పురస్కరించుకొని వచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారిల గద్దెల ఆవరణలో మాస్టర్ ప్లాన్ తో నిర్మాణం చేపట్టింది. ఇందులో భాగంగా ఆదివారం ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల ప్రకారం గోవిందరాజులు పగిడిద్ద రాజుల గద్దెలను పాత స్థలంలో కాకుండా కొత్త స్థలంలో పునః ప్రతిష్ఠాపన చేశారు.పూజారులు,ఆదివాసి సంఘాలు సూచనల సలహాల మేరకు అధికారులు ,స్థపతి సూచనలతో అమ్మవార్ల గద్దెల ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఇందులో భాగంగా గోవిందరాజుల పగిడిద్ద రాజుల పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన గద్దెలకు శ్రీకారం చుట్టారు.ప్రస్తుతం జనవరిలో 28 నుంచి 31 వరకు జరగబోయే మహా జాతరకు మేడారంలోని అమ్మవార్ల గద్దెలు మొదట సమ్మక్క ,సారలమ్మ , పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఉండనున్నాయి. ఇప్పటి నుంచి భక్తులు మేడారం ఆదివాసి దేవతల గద్దెలను వరుస క్రమంలో దర్శించుకుని ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం మొక్కులు చెల్లించి ఆశీర్వాదం పోందనున్నారు. ప్రస్తుత పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఉపాధ్యక్షులు చంద గోపాల్, ప్రధాని పూజారి కాక సారయ్య, రఘుపతి,సమ్మక్క సారలమ్మ గోవిందరాజు, పడిగిద్దరాజుల పూజారులు, ఆదివాసి పెద్దలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాధన్నపేట చెరువులో చేపపిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద





నర్సంపేట , నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని మాధన్నపేట చెరువులో చేప పిల్లలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డివిడుదల చేశారు. మొత్తం 6 లక్షల 81 వేల చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువైన మాధన్నపేట మత్స్య సహకార సంఘంలోని ప్రతీ సభ్యుడు చేపల పెంపకం లో నైపుణ్యం పెంపొందించుకొని ప్రైవేట్ వ్యక్తులకు చేపల ఉత్పత్తిని అప్పగించకుండా వారే నిర్వహించాలని కోరారు. మొత్తం 11 లక్షల 50 వేల విలువైన చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్ర పోషిస్తుందని, చేప పిల్లలను చెరువులో వదలడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరగడమే కాకుండా, ప్రజలకు పోషకాహార భద్రతను కూడా మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. రైతులు, యువకులు, మహిళా సంఘాలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని, ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు.





కార్యక్రమంలో డీఆర్డీఓ రాంరెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి ,మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మహిళలకు సీఎం రేవంత్ శుభవార్త

**మహిళలు ఆర్థికంగా నిలువాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి,కలెక్టర్ సత్య శారద**





గీసుగొండ నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): త్వరలో మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్తారని,వృద్ధుల వికలాంగులకు చేయూత ద్వారా రూ.4వేల పెన్షన్ ను అందిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం గీసుగొండ మండలంలోని కొనయామకుల రైతు వేదికలో మండల పరిధిలోని మహిళలకు జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళల కు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా,రాష్ట్రం,దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు.గత ప్రభుత్వం ప్రతి 10 సంవత్సరాలలో చేయలేని పనులు గుర్తుంచుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. చెప్పిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంచెలంచలుగా నెరవేరుస్తుందని బిఆర్ఎస్ గత ప్రతి సంవత్సరాల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని,అభివృద్ధి ముసుగులో దోచుకున్నారన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,మొదటగా ఉచిత బస్సు సౌకర్యం ప్రయాణాన్ని కల్పించిందని అన్నారు.పరకాల మహిళా డైరీ మహిళల భవిష్యత్ నిర్మాణానికి పునాదిగా నిలవాలి అని,మహిళా శక్తి ఉప్పెనల ముందుకు సాగాలని అన్నారు.మహిళలకు సాంఘిక చైతన్యం, పొదుపు అలవాటు చేసి,ఆర్థిక పరిస్థితికి మహిళ సమస్యలు ఉపయోగపడతాయని తెలిపారు.అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో కలిసి





పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఊకల్ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైనారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిడిఓ రేణుకా దేవి,జెడ్పి సీఈవో రామ్ రెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్,ఏపిఎం ఈశ్వర్,మండల సమాఖ్య అధ్యక్షురాలు రాధిక,నియోజక వర్గ అధికార ప్రతినిధి కొమురా రెడ్డి,మాజీ ఎంపీపీ సౌజన్య,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,కొమ్ము శ్రీకాంత్,దాడి శివ,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్లంపల్లి, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య : మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని , 26 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని , మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా మహిళా సంఘాలకు ఫుడ్ కోర్ట్ , ఇతర దుకాణాలకు వ్యాపారాలకు ప్రత్యేక అనుమతి ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం మల్లంపల్లి మండల కేంద్రం లో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 210 సంఘాలకు 26 కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన






మొదటినుంచి తెలంగాణ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని ఈ రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మల్లంపల్లి మండల కేంద్రం నుంచి యువత ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచారని, టైర్ల పంచర్ షాప్ తో జీవనం కొనసాగిచ్చే వ్యక్తి కూతురు గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించిందని మరి కొంతమంది యువత పోలీస్ టీచర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వారందరిని అభినందిస్తూ వారి స్ఫూర్తితోనే యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహిళలు కూడా వ్యాపార రంగాలలో మగవారికి దీటుగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. మేడారం జాతర సమయంలో వేలాది మంది భక్తులు జాతరకు వస్తు ఉంటారని ఈ సందర్భంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోరట్స్ , దుకాణాలు , వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి ఈ అవకాశాన్ని మహిళలు సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ డా. శభరీష్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.ములుగు ఎస్పీ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనను మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఈ క్రమంలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన ఆయనను ములుగు ఎస్పీ గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి జిల్లా పరిధి అధికారులతో మాట్లాడారు. అనంతరం కురవి భద్రకాళి సమేత విరభద్రస్వామి వారి దర్శించుకున్నారు.



# క్రీడలలో ప్రపంచమే మీ దిక్కుకు చూసే విధంగా ప్రతిభను చాటండి



**క్రీడలకు రాష్ట్ర బడ్జెట్లో వేయి కోట్లు కేటాయింపు**

**రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**కాకతీయ యూనివర్సిటీ లో 11వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ 2025-26 పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కెఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి లు**



హనుమకొండ టౌన్, నవంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: క్రీడలలో ప్రపంచమే మీ దిక్కు చూసే విధంగా క్రీడాకారులు ప్రతిభను చాటాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో 11వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ 2025-26 పోటీల ముగింపు, విజేతలకు బహుమతులను ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరు కాగా వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు తదితరులు హాజరయ్యారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 23 తేదీల్లో మహిళలు, పురుషుల జూనియర్, సీనియర్ స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేల సమక్షంలో పలువురు వెయిట్ లిఫ్టర్లు వివిధ కేటగిరీలలో వెయిట్ లిఫ్ట్ చేశారు. ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులకు పతకాలను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోనే నాలుగవ స్పోర్ట్స్ స్కూల్ ను జిల్లాకు మంజూరు చేసి ఇటీవలే ప్రారంభించుకొన్నామని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రోత్సాహం ఉండాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఇంత పెద్ద స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలను విజయవంతంగా నిర్వహించారని అభినందనలు తెలిపారు. క్రీడలను ఆషామాషీ గా తీసుకోవద్దని, క్రీడలలో లీనమై పోవాలని, మీ ప్రతిభను చూసి ప్రపంచమే మీ దిక్కుకు చూడాలన్నారు. ఇంత పెద్ద స్థాయిలో క్రీడలలో ప్రోత్సాహం ఉందని, తాము ఆడినప్పుడు ప్రోత్సాహమే లేదని, ప్రోత్సాహం ఉంటే ఐదు ఆరుసార్లు దేశస్థాయి క్రికెట్లో ఆడేవాడినని అన్నారు. బౌలింగ్ లో ప్రపంచస్థాయి క్రికెటర్లు వేసే ఇన్ స్వింగ్, అవుట్ స్వింగ్ చూసి స్ఫూర్తి పొందేవాడినని పేర్కొన్నారు. క్రీడల పట్ల ప్రాధాన్యత గౌరవం ఇవ్వాలని అన్నారు. క్రీడల్లో వరంగల్ జిల్లాకు తద్వారా రాష్ట్రానికి పేరును తీసుకురావాలన్నారు. క్రీడల్లో ఏ క్రీడాకారుడు కూడా వెనకడుగు వేయొద్దన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొంటుంటే సెవెంత్ సెన్స్ ఎయిత్ సెన్స్ కూడా పనిచేయాలని, అప్పుడే విజయం సాధిస్తారని తెలిపారు. క్రీడాకారుల చెమట గ్రౌండ్ కు తాకాలని అన్నారు. క్రీడాకారులు గ్రౌండ్ ను ఆటను నమ్ముకోవాలని హితవు పలికారు. క్రీడాకారులుగా ఎదగాలనుకుంటే సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. గ్రామస్థాయి నుండి దేశానికి ప్రతిభ కలిగిన క్రీడాకారులను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. టోక్యో పారాలింపిక్స్ లో గోల్ మెడల్ సాధించిన ధనుష్ కు రూ. 1.20 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రకటించినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పథకాలను సాధించాలని, ధనుష్ కు ఇచ్చిన విధంగానే స్పోర్ట్స్ పాలసీ కింద జిల్లాకు చెందిన జీవంజి కు ప్రోత్సాహకాలు అందించామని, క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందజేస్తుందన్నారు. క్రీడలకు ప్రాధాన్యత నిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ ను పెట్టబోతున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడలలో ప్రతిభ చాటిన క్రీడాకారిణి కి శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా తానే స్వయంగా ఘన స్వాగతం పలికినట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభను ప్రపంచానికి చాటాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఇతర క్రీడా సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజులు ప్రతిపాదనలు అందజేస్తే మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ₹ కాకతీయ విశ్వవిద్యాలయంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఇతర క్రీడా సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. విజయ డెయిరీని ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి సందర్శించారని డెయిరీ కి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు రూ. 30 కోట్లను మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మైదానాలకు దగ్గరగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని నిలిపేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్పోర్ట్స్ లో ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో గత కొన్నేళ్ల తర్వాత వెయిట్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కుడా ఆధ్వర్యంలో క్రీడా సౌకర్యాలు కల్పించాలని కుడా ఛైర్మన్ వెంకట్రామ్ రెడ్డిని కోరారు. వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శృతి, వరంగల్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఆర్ దివ్యజ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా, రాష్ట్ర ప్రతినిధులు, వివిధ జిల్లాల క్రీడాకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబ బలగం సంబరాలు





**క్రీ.శే.దుడ్డే లక్ష్మినర్సమ్మ-ఎల్లయ్య గౌడ్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం**

**ఆనందోత్సవాల నడుమ అంబరాన్నంటిన సంబరాలు**

**ఏడుగురు కూతుళ్లు ఒక కుమారుడి సంతానంతో మొదలై ఇప్పటివరకు 251 మంది**

సంగెం, నవంబర్ 23( మేజర్ న్యూస్ సూర్య ): మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన క్రీ.శే.దుడ్డే లక్ష్మినర్సమ్మ-ఎల్లయ్య గౌడ్ కు సంతానం ఏడుగురు కుమార్తెలు ఒక కుమారుడు.ఈ ఏడుగురు కూతుర్లు తడక మల్లు రమ గ్రామం:గురిజాల(చెన్నారావుపేట మండలం)వెంకటాపురం నివాసం మండలం: దుగ్గొండి).,నాళ్ళం వీరలక్ష్మి భర్త పేరు కొమ్మయ్య గ్రామం:కొత్తూర్(రాయపర్తి మండలం),చిరగొని వరలక్ష్మి భర్త పేరు ఆగయ్య గ్రామం:తరాలపల్లి(మండలం ఖాజీపేట డివిజన్),మచ్చిక భద్రమ్మ భర్త పేరు బుచ్చివీరయ్య గ్రామం:గురిజాల(మండలం చెన్నారావుపేట) నివాసం: ముమ్మిడివరం మండలం:సంగెం,గొడిశాల కాంతమ్మ భర్త పేరు మల్లయ్య గ్రామం:గురిజాల(మండలం చెన్నారావుపేట),ఊడుగుల లింగమ్మ భర్త పేరు రామయ్య గ్రామం:ఉప్పరపల్లి(మండలం చెన్నారావుపేట),దుడ్డే వీరమల్లు భార్య పేరు సమ్మక్క గ్రామం:మొండ్రాయి(మండలం సంగెం),ఉడుగుల సుగుణమ్మ భర్త పేరు వీరస్వామి గ్రామం:అప్పల్ రావుపేట(మండలం నెక్కొండ) ,ఈ ఏడుగురు కూతుర్లు ఒక కుమారుడుకి ఇరవై తొమ్మిది మంది సంతానం.వీరిలో ఆడవాల్లు ఆరుగురు,మిగితవారు ఇరవై ముడు మంది మగవారు ఉన్నారు.ఈ ఇరవై ముడు మంది పురుషుల్లో పదమూడు మంది పురుషులు మాత్రమే ఉన్నారు.విరందరికి ఇరవై తొమ్మిది మంది సంతానం.మొత్తం రెండు వందల యాభై ఒకటి మంది సంతానం.వీరు వివిధ వృత్తులలో స్థిరపడ్డారు.ఇదిలా ఉండగా..తరతరలుగా ఈ బంధం కొనసాగలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వాహించుకుంటూన్నామని తెలిపారు.ఈ సమ్మేళన్నాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి కుటుంబ సభ్యులు భవిష్యత్తులొ ఆనందంగా జీవించాలని బంధం బలగమని పెర్గోన్నారు.ఈ





కుటుంబాలు ఆర్థిక పరిస్థితిలను ఎదుర్కొని ఈ స్థితిలో ఉన్నాయాని అన్నారు. భవిష్యత్తుల్లో కూడా పిల్లలు మేధావులుగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. బావితరాలకు కూడా ఈ బంధాలు ఉండాలని కోరుకున్నారు. మానవుడు భూమి మీదకు వచ్చినప్పుడు కష్టనష్టాలు ఉంటాయి కనుక అధిరోహించి అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సమ్మ ఎల్లయ్య దంపతులకు కలిగిన సంతానం ఏడుగురు కూతుర్లు ఒక్క కుమారుడు దంపతులకు చెందిన కూతుర్లు,అల్లుళ్లు, కొడుకులు, కోడళ్ళు, మనుమండ్ల,మనవరాళ్లు,ముని మనవరాళ్లు, ముని మనుమండ్లు వారి కుమారునికి సంబంధించిన కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు, అల్లుళ్లు, మనుమండ్లు, మనవరాళ్ళు, ముని మనవరాల్లు, ముని మనవాళ్లు ,తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా

# శతజయంతి వేడుకలు



వరంగల్, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన వారి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన భగవాన్ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, సత్యసాయి ట్రస్ట్ భక్తులు,జిల్లా అధికారులు భక్తిశ్రద్ధలతో పూలమాలలు సమర్పించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా స్ఫూర్తి, ఆయన బోధించిన మానవతా విలువలను స్మరించుకుంటూ జిల్లాలో విద్యార్థులను సన్మార్గంలో నడిపించుటకు స్ఫూర్తి అనే కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగస్తులు మరియు జిల్లా అధికారులు నిర్వహించడం జరుగుతుందని ఇందులో సత్యసాయి భగవాన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని పిల్లలకు సన్మార్గాన్ని






బోధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని సత్యసాయి ట్రస్ట్ వారు శ్రీ సత్య సాయి బాబా గురించి వారు చేసిన సేవలను 10 మందికి పంచే ప్రయత్నంలో భాగంగా వారి శత జయంతి ఉత్సవం వేదికగా మారినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, స్పోరట్స్ అండ్ యూత్ ఆఫీసర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ హైస్కూల్ లో ఘనంగా జరిగిన ఎన్సిసి డే వేడుకలు

నర్సంపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లోని విజ్ డమ్ హై స్కూల్ లో ఎన్.సీ.సీ 10 (ఖీ) బెటాలియన్, వరంగల్ వారి ఆధ్వర్యంలో నేడు ఎన్.సి.సి డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ జావేద్ తెలిపారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమనికి పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ జావేద్ హాజరై క్యాడెట్లనుద్దేశించి మాట్లాడుతూ ముందుగా క్రమశిక్షణతో కూడిన నాయకత్వాన్ని పెంపొందించేందుకు, దేశ సేవకు యువతను సిద్ధం చేసేందుకు కృషి చేస్తున్న ఎన్సిసి క్యాడేట్ లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ దేశాలు 21వ శతాబ్ద సరికొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయని నిరుద్యోగం, అవినీతి ప్రధాన సమస్యగా నిలుస్తున్నదని యువభారతాన్ని ఉత్తేజితం చేయడానికి, మన యువతను నైపుణ్య వికాస కేంద్రాలుగా తీర్చిదిద్దాలనీ, యువతి యువకుల్లో ఆకర్షణీయ వ్యక్తిత్వం, దేహదారుఢ్యం, నైపుణ్యతలను నేటి ఆధునిక యువతలో నిర్మించాలనే సదుద్దేశంతో స్వతంత్ర భారత్ 1948 లో జాతీయ యువ సైనిక దళాన్ని (నేషనల్ క్యాడేట్ కోర్) దేశవ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీల్లో నెలకొల్పడం జరిగిందని జావేద్ తెలిపారు. త్రివిధ దళాలకు చెందిన సైనిక బలగాలు, ఇతర భద్రతా దళాలకు అండగా యువతలో దేశభక్తి, క్రమశిక్షణ అలవర్చాలని యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించాలనే లక్ష్యంతో పాటు, అత్యవసర సంక్షోభ సమయాల్లో యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ఎన్సిసి ఏర్పాటు చేయబడినదని, పిల్లల్లో బాల్య దశ నుండే శారీరక దేహదారుఢ్యం, మానసిక పరిపక్వత చెందేలా తమ పాఠశాలలో శిక్షణను అందించడం జరుగుతుందని వారు తెలిపారు.తమ పాఠశాలలోని ఎన్సిసి విద్యార్థులు 10 (ఖీ) బెటాలియన్, వరంగల్ విభాగంలో కళ్యాణ్ కు ఉత్తమ క్యాడేట్ అవార్డు, పిఆర్డి విభాగంలో ఉత్తమ నాట్య కళాకారినిగా హనీ, శిక్షణ విభాగంలో ఉత్తమ శిక్షకులుగా ప్రశాంత్ కుమార్ లు అవార్డులు సాధించడం గర్వకారణమని దీనికి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ నిరంతర శిక్షణ కొనియాడదగినదని తెలిపారు.కరస్పాండెంట్ జహంగీర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మన దేశం అత్యధిక యువతను కలిగిన దేశమని, ఇటువంటి యువతను సక్రమ మార్గంలో పయనించేలా చూడాలని, ఎన్సిసి వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, దేశ సమగ్రత, క్రీడా స్ఫూర్తి, మతసామరస్యం, లౌకికవాదం, బలపడుతుందని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఎన్సిసి అనూహ్యంగా అభివృద్ధి చెందిందని, యూనిఫాంలో ఉన్న యువత దేశ నిర్మాణానికి సహకరిస్తున్నారని వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు. సమాజ సేవకులుగా, దేశభక్తులుగా ఎదగడానికి తోడ్పడే ఎన్సిసి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేడేట్లకు పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు రియాజ్, మధు, రాజేష్, రవీందర్, రాకేష్, అనూప, చందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పెయింటింగ్, వ్యాసరచన, డ్యాన్స్ తదితర విభాగాల్లో ఉత్తమ ప్రతిభను కనబరచిన కేడట్లకు బహుమతులను అందజేశారు.



## నేడు గ్రీవెన్స్ రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధ ప్రక్రియలో భాగం గా దానితో పాటు స్వయం సహాయక సభ్యులకు యూనిఫాం చీరల పంపిణీ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు విధి నిర్వహణలో ఉన్నందున నేటి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## వివాహ బంధం ఓ పవిత్రమైనది

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి




తొర్రూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : వివాహం అనేది ఒక పవిత్ర బంధం అని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఆదివారంపట్టణ కేంద్రంలోని రామా ఉపేందర్ గార్డెన్స్లో జరిగిన వైభవమైన వివాహ వేడుకలో కొత్త శ్రీలత-పాపిరెడ్డి కుమారుడు రంజిత్ రెడ్డి సీఐ వధువు సాయి సుధా (పోలీస్ డిపార్ట్మెంట్) గార్ల వివాహానికి హాజరైన ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నూతన వధూవరులు లు కొత్త జీవితాన్ని ప్రారంభించి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు పిల్లాపాపలతో, చల్లగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో , మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, ఎద్దు మహేష్ యాదవ్ చిట్టి మల్ల మహేష్, అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, రాకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా సాయిబాబా జయంతి వేడుకలు



హనుమకొండ, నవంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ పూలమాలవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, ఆర్. ఐ శ్రీనివాస్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి

**మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు,కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,జిల్లా కలెక్టర్ సత్యశారద**







నర్సంపేట, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమకు అనుభవం, నైపుణ్యం ఉన్న రంగాలను ఎంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని అన్నారు.అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 317 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 17 లక్షల విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందించారు.కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోటి మహిళలు – కోటీశ్వరులు లక్ష్యానికి ప్రతి మహిళా సంఘం భాగస్వామిగా మారాలని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. నర్సంపేట మండలంలో ఇప్పటికే పలు మహిళా సంఘాలు విశేష ఆర్థికాభివృద్ధి సాధించి విజయవంతమైన ఆదర్శంగా నిలిచాయి అని తెలిపారు. కొత్త ఆలోచనలు, వినూత్న వ్యాపార నమూనాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి ప్రతీ మంచి ప్రయత్నానికి తగిన సహాయాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని అన్నారు.అలాగే సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ రంగంలో మహిళా సంఘాలు చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ ప్రస్తుతం ఒక మహిళా సంఘం మెగా టెక్స్టైల్ పార్క్కు ప్లాస్టిక్ వ్యర్థాల పంపిణీ చేస్తూ మంచి ఆదాయావకాశాలను సృష్టించుకున్న ఉదాహరణను వివరించారు. ఈ విధంగా ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు స్థానిక వనరులను వినియోగించుకుని ఆదాయ వృద్ధికి దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, ఏపీడీ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాలయి శ్రీనివాస్, పీఏసీఎస్ ఛైర్మన్ రమణా రెడ్డి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**ప్రతి పని, ప్రతి పథకానికి మహిళల పేరు మీదనే అమలు**

**కోటి మంది మహిళలకు ఒకే రకమైన చీరలు**

**18ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు చీరలు పంపిణి చేయాలి**

**మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత**

**మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుంది**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**







స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆదివారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్, జఫర్ గడ్, చిల్పూర్ మండలాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు మరియు ఆగ్రో రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎలాంటి కుల మత తారతమ్యం లేకుండా 18ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు చీరలు అందించాలని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీరలు అందిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారాతకు, మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అందులో భాగంగానే ప్రతి పనిలో, ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను మహిళల కోసం అమలు చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో, నిర్మాణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని అన్నారు. పేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. జనగామ జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు పాడి పశువులను అందించాలని సూచించారు. ప్రతీ ఎస్ హెచ్ జి లో ఒకరికి రెండు బర్లు లేదా నాలుగు ఆవులు ఇవ్వాలని అలాగే మండలానికి ఒక ఆర్టీసీ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వనిత టీ స్టాల్స్ తో పాటు పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని తెలిపారు. ఈ చీరల పంపిణీ కేవలం ఒక పథకం మాత్రమే కాదు, మహిళల పట్ల ప్రభుత్వ మనసులోని గౌరవానికి ప్రతీక అని ఎంపీ అన్నారు. ప్రతి ఇంటికి వెలుగు చేరేలా, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం తమతో కలిసి నిలుస్తుందని, మహిళల అభివృద్ధి కోసం ఎలాంటి రాజీపడబోమని ఎంపీ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి లో మహిళల పాత్ర గణనీయంగా ఉండాలన్న ఉద్దేశంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు మహిళలు ఆర్థికంగా బలపడితే వారి కుటుంబాలు ఉన్నత స్థితికి చేరుకుంటాయని, ప్రతి సంక్షేమ పథకం లో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల ను కూడా మహిళల పేరు మీద నే మంజూరు ఇచ్చి మహిళలు తలుచుకుంటే ఆ నిర్మాణాలు ఎంత తొందరగా పూర్తి అవుతాయో రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం లో నిలబెట్టి జనగామ జిల్లా మహిళ లు నిరూపించారన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వనిత టీ స్టాల్ ను ఏర్పాటు చేశామన్నారు.మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యమే కాకుండా, ఆ బస్సు లను కొని వారు వ్యాపార రంగం లో ఎదిగేలా కూడా ప్రభుత్వం సహకారం అందిస్తున్నదన్నారు అంతే కాకుండా సభ్యులకు విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యత ను,పెట్రోల్ బంకు ల ఏర్పాటు ఇలా ప్రతీ రంగం లో మహిళ లను భాగస్వామ్యం చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతీ అవకాశన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని గొప్ప వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏ సీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డిఆర్ డివో, ఆర్డివో, డిపిఎంలు, ఎపిఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండలలాల అధ్యక్షులు, వివోలు, వివోఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత




**మహిళా సాధికారికతకు నిర్ణయం తీసుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది**

**పరకాల మహిళా డైరీ మహిళల భవిష్యత్ నిర్మాణానికి పునాదిగా నిలవాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



పరకాల ,నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల, నడికుడ, ఆత్మకూర్ మరియు దామెర మండలాల పరిధిలోని మహిళలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆడబిడ్డలకు సారె పంపిణీ చేసి మన ముఖ్యమంత్రి రేవంతన్న మహిళలను



గౌరవిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారికత నిర్ణయం తీసుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, మహిళలను గౌరవించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మహిళా శక్తిని గౌరవించబడడమే ప్రధాన మన్నారు. ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పించిదన్నారు. పొదుపు ఆలోచన ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్పు తీసుకువచ్చే వ్యవస్థ మహిళా సంఘాల గ్రూపు వల్ల కలిగిందన్నారు. ఎవరి సహాయం లేకుండా మహిళలు వారికి వారే ఎదగాలనే ఉద్దేశం మహిళా గ్రూపులకు ఏర్పాటు అని, ఇబ్బందులు వచ్చిన మీరు మీరే అభివృద్ధి చెందాలన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకొని రాష్ట్ర, దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కల్పించే మహిళా గ్రూపుల శక్తి అదే మహిళా శక్తి అన్నారు. మండల సమాఖ్య నాయకత్వంలో సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల ఆర్థికంగా బలపడతారని తెలిపారు. రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, 2047 విజన్ మహిళా సాధికారికత సాధన అన్నారు. మహిళా శక్తి ఉప్పెనలా ముందుకు సాగాలి అని, ఎన్ని అడ్డంకులు వచ్చిన లక్ష్యం వైపు అడుగులు వేయాలి అన్నారు. పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని ఇది అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

రేగొండ, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): తిరుమలగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ తండ్రి మల్లేశం ఇటీవల మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లేశం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం, పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట మండల అధ్యక్షుడు నర్సయ్య, పున్నం రవి, పట్టేం శంకర్, మధుసూదన్ రెడ్డి, రమణా రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి పలువురు జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత ఫోటోల ముద్రణతో రేషన్ కార్డులు పంపిణీ పై బిజెపి ఆగ్రహం

**సన్న బియ్యం పంపిణీ లో 90% ఖర్చును భరిస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



వర్ధన్నపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన రేషన్ కార్డులు తమ వ్యక్తిగత ఫోటోలతో ముగించి లబ్ధిదారులకు పంపిణీ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలో విచిత్రంగా కాంగ్రెస్ నాయకుల ఫోటోలతో ముద్రించిన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నారని ప్రభుత్వం పై మహేందర్రెడ్డి విమర్శలు చేశారు. ప్రభుత్వం అధికారికంగా ఇచ్చే రేషన్ కార్డులపై కాంగ్రెస్ పార్టీ నాయకుల పోటో ఏంటి. అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎటువంటి ప్రోటోకాల్ లేని వ్యక్తి రేషన్ కార్డ్ పై తన ఫోటో ముద్రించుకొని ప్రజలకు ఎలా ఇస్తాడని మండిపడ్డారు. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చసే సన్న బియ్యం పథకంలో 90 శాతం ఖర్చు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డుల పై తమ సొంత ఫోటోలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని మరోసారి ఇలాంటి పనులు చేయకుండా చూడాలని మహేందర్ రెడ్డి అన్నారు.

## సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయం

**జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్: సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయమని జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ తెలిపారు.ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో శ్రీ సత్యసాయి బాబా చిత్ర పటానికి జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు శాఖ, సంక్షేమ శాఖల సిబ్బంది సాగర్, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్: కాసింపల్లి గ్రామానికి చెందిన ఎస్సి నేతకాని కులానికి చెందిన బండారి తిరుపతి నీ కులం పేరుతో దూషించి అతనిపై చెప్పుతో దాడి చేసిన అదే గ్రామానికి చెందిన బడితల వెంకటస్వామి మరఅతని కొడుకు బడిదల ప్రసాద్ లపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దళితులపై అవమానం దాడి కుల పరమైన వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట

## ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

టేకుమట్ల నవంబర్ 23 మేజర్ న్యూ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు పెద్దపీట వేసిందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ధనలక్ష్మి వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలు గువ్వాడ రజిత ఆధ్వర్యంలో పి ఎమ్ ఆర్ ఎం ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధనలక్ష్మి మండల సమాఖ్య అధ్యక్షురాలు గువ్వాడ రజిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సబ్సిడీపై వంట గ్యాస్ సరఫరా, కళ్యాణ లక్ష్మి, షాది





ముబారక్, మహిళ సాధిధ్య లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, సంక్షేమ పథకాల అమలులో మహిళలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని, రాబోయే రోజుల్లో మహిళా సంఘాలలో పనిచేసే సభ్యులందరికీ ఆర్థిక చేయూతనిచ్చే కోసం సౌర శక్తి ఉత్పత్తి కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతుందని, టేకుమట్ల మండలంలో ఉండబడిన మహిళా సంఘాల సభ్యులందరూ ఆయా గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు ఉన్నట్లయితే సౌరశక్తి ప్లాంట్లను ఏర్పాటు చేయనికి ప్రభుత్వం నుంచి మంజూరు ఇప్పిస్తానని, సౌరశక్తి ఉత్పత్తి వల్ల మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, వెలుగు మండల సమైక్య ఏపీఎం మంజుల, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య, దొంతుల శ్రీనివాస్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, సంగి రవి, డీఆర్డీఏ సిసి బి రవి తదితరులు పాల్గొన్నారు.





## వచ్చే ఏడాది ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు బాలకుమారస్వామి జాతర

### తేదీలు ప్రకటించిన పూజారులు

ములుగు, నవంబర్23, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మండలం అంకన్నగూడెం గుట్టపై వెలిసిన బాల కుమారస్వామి జాతర తేదీలను ఆదివారం పూజారులు ప్రకటించారు. 2026 ఫిబ్రవరి 4 నుంచి 7వ తేదీ వరకు జాతర నిర్వహిస్తామని వెల్లడించారు. మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ముగిసిన మరుసటి రోజే దుబ్బకాళలోనే నిర్వహించాలనే సాంప్రదాయంతో పూర్వీకుల నుంచి ఈ బాల కుమారస్వామిజాతర నిర్వహిస్తున్నట్లు పూజారులు పేర్కొ న్నారు. తలపతులు, నీగామనిలు, ఒడ్డెలు, 12వాటాదారులు బాల కుమారస్వామి ఆలయ ప్రాంగనంలో సమావేశమై జాతర తేదీలను ప్రకటించారు. ఈ సమావేశంలో ములుగుతోపాటు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కొటవటంచ, గుండాల మండలాల నుంచి నిగమానీ లు కొట్టెం శోభనబాబు, కొట్టెం నారాయణ, ఒడ్డెలు అల్లెం సాంబ య్య, డాక్టర్ అల్లెం అప్పయ్య, భాస్కర్, రామయ్యలు, తలపతులు, కొటెమ్ వెంకటేశ్వర్లు, సారయ్య, బాలయ్య, అంకన్నగూడెం గ్రామ పెద్దలు అర్రెం సారంగం, చింత నారాయణ తదితరులు హాజరయ్యారు.




కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా సోషల్ మీడియా

## కోఆర్డినేటర్ గా బిందురాజు శ్రీధర్ రాజు



హనుమకొండ, నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా బిరుదు రాజు శ్రీధర్ రాజు ను నియమిస్తూ కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు కు, కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కేంద్రంలో జరుగు ధర్నాలను జయప్రదం చేయండి



### రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడు శోభన్

గోవిందరావుపేట, నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పసరలో తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ సమావేశం గౌరారపు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి హాజరైన మూడు శోభన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఎస్కేఎం పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రాలలో నవంబర్ 26న నిరసన ప్రదర్శనలు ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దుచేసి పార్లమెంట్లో రైతు మద్దతు ధర చట్టం తెస్తామని హామీ ఇచ్చి మూడేళ్లయిన మద్దతు ధర చట్టం పార్లమెంట్లో తెలియదని, అంతే కాకుండా నూతన వ్యవసాయం ముసాయిదా చట్టం పేరుతో వ్యవసాయ మార్కెట్లను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు రైతులకు అంటగడుతుందని పేర్కొన్నారు. ప్రతి కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా 7 కింటోళ్లు మాత్రమే చేస్తారని పేర్కొంటున్నది. మిగతా పత్తిని ఎవరు కొనుగోలు చేయాలని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా కపాస్ పేరుతో రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకొని పత్తిని నమోదు చేసుకొని పత్తిని అమ్మాలని నిబంధన చేస్తే ఈరోజు ఏ రైతు నమోదు చేసుకుంటాడని అనేక మంది రైతులకు పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఈ యాప్ తెలవక ప్రైవేటు వ్యాపారస్తులకు అడ్డగోలు ధరలకు అమ్మవాల్సి వస్తుందని అడ్డుకి పావు షేరు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు కూడా అవలంబిస్తుందని 59 రకాల కార్మిక చట్టాలను చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక వ్యతిరేక విధానాలు అనుభవిస్తుందని ఉపాధి హామీ చట్టం నిధులను తగ్గించి వేసి ఆన్లైన్ పేరుతో అనేకమంది జాబ్ కార్డను తీసివేసి కూలీలను తగ్గించి వేస్తుందని ఉపాధి హామీ పనులకు నిధులు కోత పెడుతుందని కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కు వ్యతిరేకంగా సంస్కరణలు తీసుకువస్తూ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని దానికి నిరసనగా నవంబర్ 26న జిల్లా కేంద్రాలలో జరుగు కార్మిక, కర్షక రైతు ప్రదర్శనను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలో ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని మిల్లర్స్ క్వింటాలుకు రెండు నుండి ఐదు కిలోలు కట్ చేస్తున్నారని పేర్కొన్నారు. అసలే అతివృష్టి వల్ల దిగుబడి తగ్గి ఎకరాకు 10 క్వింటాలు నుండి 15 కిట్టాలు మాత్రమే దిగుబడి వస్తుందని దీంట్లో మిల్లర్స్ కట్ చేస్తే రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి పడుతుందని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో మొక్కజొన్న వేలాది ఎకరాలలో పండిస్తే ఈ రోజున దళారులు క్వింటాలుకు 1700 నుండి 1800 మాత్రమే కొనుగోలు చేస్తామని పేర్కొంటున్నారని క్వింటాలకు నాలుగు కిలోల తరుగు తీస్తున్నారని ప్రభుత్వం ములుగు జిల్లాలో మార్క్ఫెడ్ ద్వారా రైతులు పండించిన మొక్కజొన్న మొత్తం కొనుగోలు చేయాలని దళారి వ్యవస్థ ను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గుండు రామస్వామి, కాపకోటేశ్వరరావు, ఊకే నాగేశ్వరరావు, ఊకె ప్రభాకర్, సామ శ్రీనివాస్ రెడ్డి, అల్లెం అశోక్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదు

**నగర మేయర్ గుండు సుధారాణి**

**29 వ డివిజన్ లో శానిటేషన్ తనిఖీలు నిర్వహించిన మేయర్**



వరంగల్ టౌన్, నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రాంతం తోపాటు పోతన నగర్ లోని సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మికం గా తనిఖీ చేసి చెత్త నిర్వహణ తీరును పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది చెత్త ను ఎప్పటికపుడు తరలించడమే కాకుండా తడి పొడి చెత్త ను వేరు గా అందించేలా ప్రజల్లో అవగాహన కలిగించాలని అన్నారు.అనంతరం బల్దియా పోతన నగర్ లో నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను క్షేత్ర స్థాయి లో సందర్శించి చెత్త నిర్వహణ తీరును పరిశీలించి కంపాక్టర్ ల పని తీరు ను పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ఏజెన్సీ వారు కంపాక్టర్ లను సమర్థవంతం గా నిర్వహించాలని, కంపాక్టర్ మరమ్మత్తు కు గురైతే చెత్త తరలింపులో జాప్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అందుబాటులో ఉంచాలని మేయర్ ఆదేశించారు.

# ఏజెన్సీలో ప్రశాంతంగా ముగిసిన మావోయిస్ట్ బంద్

కన్నాయిగూడెం, నవంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య ): ఆపరేషన్ కగార్ కి నిరసనగా మావోయిస్ట్ పార్టీ దేశవ్యాప్త బంద్ కి ఆదివారం రోజున పిలుపునివ్వడం జరిగింది. మావోయిస్టు బంద్ నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి కన్నాయిగూడెం మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ భారీ బందోబస్త్ ఏర్పాట్లు చేశారు. మావోయిస్ట్ లు కాలం చెల్లిన సిద్ధాంతాలను పక్కన బెట్టి



జనజీవనస్రవంతి లో కలవాలని అన్నారు. ఏటూరునాగారం టూ తుపాకు లగూడెం వెళ్లే వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేసి వాహనదారుల ధ్రువ పత్రాలను పరిశీలించడం జరిగింది. టాటా మ్యాజిక్ లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు. గూడ్స్ వాహనాల్లో వ్యవసాయ పనులను కూలీలను పరిమితికి మించి రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి, వివరాలు తెలుసుకుని వదిలి వేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అన్నారు. ద్విచక్ర వాహనాపై ఇద్దరి కంటే ఎక్కువ మందితో ప్రయాణం చేసిన కఠిన చర్యలు ఉంటాయని వాహనదారులను హెచ్చరించారు. మండలంలో ఉన్న గొత్తి కోయ గూడెంలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గొత్తికోయ



గూడెంలకు కొత్త వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు వచ్చిన సమాచారం ఇవ్వాలని అన్నారు.



## జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో మాదాసు లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

గణపురం రూరల్ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:ఎన్టీఆర్ జిల్లా అధికారుల సహాయ సహకారాలతో కోహాన్స్ సౌజన్యంతో ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహించిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో గణపురం మండలం కేంద్రానికి చెందిన మాదాసు లక్ష్మీనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. నవంబర్ 22 శనివారం విజయవాడ లోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఉత్సవ వేదిక పై మాదాసు లక్ష్మీనారాయణ 'కృత్రిమ మేధ'శీర్షికతో కవితా పఠనం చేసి ఆహుతులను ఆకర్షించి అభినందనలు పొందారు.వేదికపై నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న బిక్కి కృష్ణ , క్రిష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచంద్, విమల సాహితీ వ్యవస్థాపకులు ప్రముఖ కవి జెల్ది విద్యాధరరావు మల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ చేతులమీదుగా ఈ సన్మానాన్ని పొందారు.

# కాటారం సబ్ డివిజన్ డిఈఈ గా నాగరాజు



కాటారం, నవంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: కాటారం సబ్ డివిజన్ నూతన డి ఈ ఈ గా నాగరాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కాటారం, భూపాలపల్లి ఇన్చార్జి ఏడిగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు డి ఈ గా ప్రమోషన్ పొందారు. కాటారం మండల కేంద్రంలోని ట్రాన్స్కో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాగరాజు డిఈఈ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా ఎస్ ఇ మంచూర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాగరాజుకు ప్రమోషన్ సంబంధించిన సర్టిఫికెట్ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది, విద్యుత్ కాం ట్రాక్టర్లు, కార్యాలయ సిబ్బంది నూతన డిఈఈ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ ఇంజనీర్ చందర్ రెడ్డి, మహముత్తారం ఏ ఈ ప్రశాంత్, కొయ్యూరు శేఖర్, మహాదేవపూర్ ఏఈ శ్రీకాంత్, పలిమల మంగీలాల్, కాటారం లైన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కాంత్, లైన్మెన్ తిరుపతి రెడ్డి, లైన్మెన్లు జూనియర్ లైన్మెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

### వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరల వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ అధ్యక్షుడు అభిడి రాజీ రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ ల చేతుల మీదుగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర





మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశముతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు ప్రభుత్వములో మహిళలకు ప్రాధాన్యత ఎలా ఉన్నది ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పును గమనించాలని కోరారు. గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో దురదృష్టవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారని, కానీ ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తూ చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల కల్పన ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు తీసుకుంటారని ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు మహిళలకే ఇస్తున్నట్లు చెప్పారు.18 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. కట్ర్యాల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో ఆదివారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్బర్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, మండల మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్, మహిళా నాయకురాలు సుల్తాన్ దర్గమ్మ, తాటికాయల కుమార్ పాల్గొని గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ గుంటి కుమార స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య గౌడ్,మండల ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు సీసీ రేణుక,వివో సంఘాల అధ్యక్షులు బైరి రజిత, మిట్టపెల్లి సరళ, వివోఏ లు బండారి స్వప్న, బండారి మంజుల, ఎలికట్టే రజిత గ్రామ నాయకులు బండారి మల్లయ్య, బండారి వెంకన్న, మహిళలు దొమ్మటి మంజుల, బుర్ర లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ సాధనే టీఎస్ యూటీఎఫ్ లక్ష్యం

**- సీపీఎస్ రద్దు,పెండింగ్ బిల్లులపై నిరంతర పోరాటం**

**- రాష్ట్ర కార్యదర్శి సామ.మల్లారెడ్డి,జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ**




డోర్నకల్ నవంబర్ 23: మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ల సాధనకై టీఎస్ యూటీఎఫ్ నిరంతరంగా పోరాటాలు చేస్తోందని,విద్యారంగ సమస్యలపై ఐక్య ఉద్యమాలను నిర్మిస్తోందని ఆ సంఘం రాష్ట్రకార్యదర్శి సామ.మల్లారెడ్డి జిల్లా అధ్యక్షుడు మురళీ కృష్ణ తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ పోరాటాల లక్ష్యం కేవలం సమస్యలను ఎత్తిచూపడమే కాదని వాటిని సాధించడం అని ఆయన స్పష్టంచేశారు.ప్రధాన డిమాండ్లపై టీఎస్ యూటీఎఫ్ పోరాటం సీపీఎస్ రద్దు: పాత పింఛన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణకై సీపీఎస్ రద్దు డిమాండ్‌ను టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ముందుకు తీసుకువెళ్తోందని, ఉపాధ్యాయులు ఆర్థిక భద్రత కోల్పోకుండా నిరంతరం ఒత్తిడి పెంచుతున్నట్లు మురళీ కృష్ణ పేర్కొన్నారు.పెండింగ్ బిల్లుల తక్షణ చెల్లింపు ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు (మెడికల్ రీయింబర్స్‌మెంట్,టీఏ,డీఏ బకాయిలు) తక్షణమే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందని తెలిపారు.టెట్ సమస్యల పరిష్కారం: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణలో ఉన్న లోపాలు, సమయపాలన వంటి అంశాలను సవరించి, టెట్ సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతోందన్నారు. విద్యారంగ సంస్కరణలకై ఐక్య ఉద్యమాలు,ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్యలతో పాటు, విద్యారంగంలో పాఠశాలల విలీనం,ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ఇతర ఉపాధ్యాయ సంఘాలను, ప్రజా సంఘాలను కలుపుకొని టీఎస్ యూటీఎఫ్ మాత్రమే ఐక్య ఉద్యమాలను చేపడుతోందన్నారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం టీఎస్ యూటీఎఫ్ అలుపెరగని పోరాటాన్ని కొనసాగిస్తుందని దీనికి ఉపాధ్యాయులందరూ మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు జిల్లా ఉపాధ్యక్షులు నామా.వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వివేక్,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్,శివ ప్రసాద్,రాములు సీనియర్ నాయకులు.సోమనబోయినశ్రీనివాస్,నిజామియా శంకర్,సాహెబ్ అలీ, అజయ్ సింగ్, వరలక్ష్మి,అనిత విజయకుమారి,సీతరామారావు వెంకట్రావు,బుచ్చయ్య,అజయ్ సింగ్, సీతరాములు,వెంకట్ రావు,లక్ష్మి ప్రసాద్ రామకృష్,సారమ్మ తదితరులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఉమా మురళి నాయక్

**- శుభాకాంక్షలు తెలిపిన మాజీసర్పంచ్ పట్నంశెట్టి**



నెల్లికుదురు నవంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షురాలుగా నియమితులైనఎమ్మెల్యే మురళి నాయక్ సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్ లను ఆదివారంఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లోమునిగలవీడుమాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపట్నంశెట్టి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సత్కరించారు.వారితోపాటు మండల ఎస్సీ నాయకులుబండ ఉపేందర్ ఉన్నారు.

## సేవాభావంతో సత్య సాయి జయంతి వేడుకలు



జనగామ జిల్లా. సూర్య (ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్) : జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఆదివారం నాడు పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాన్ని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉట్కూరి వెంకట్ మరియు సూర్య గారీ సహకారం తో విద్యార్థులకు చదువుకు అవసరమైన పెన్లు, బుక్కులు, పరీక్ష ప్యాడ్లు మరియు స్టడీ కిట్స్‌ను అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రీన్ జనగాం ఫౌండర్ కాసాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా గారి జీవిత చరిత్ర విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా సమాజంలో ప్రేమ, సేవ, మానవత అనే భావాలకు శ్రీ సత్య సాయి బాబా ప్రేరణగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచు శ్రీకాంత్,పంతులు ప్రభాకర్ సహా పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మెదక్ చర్చిలో దళిత రత్న కోండ్ర కుటుంబ ప్రత్యేక ప్రార్థనలు



మహబూబాబాద్ నవంబర్23 మేజర్ న్యూస్ (సూర్య) ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన మెదక్ చర్చిలో సామాజిక ఉద్యమ నేత, దళితరత్న, అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్య మాదిగ కుటుంబం ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మెదక్ జిల్లా కేంద్రంలోని నిర్మించిన క్యాథడిల్ చర్చి అనేది ఓ అద్భుత కట్టడమని, దినికి ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా పేరు ఉన్న మెదక్ చర్చిని దర్శించుకుని, ప్రత్యేక ప్రార్థనలు చేయించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.మహబూబాబాద్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని బిషప్ గార్లతో చర్చిలో ప్రార్థనలు చేయించి ఆ యేసుప్రభు దీవెనలతో జగజ్జీవన్ రామ్, కేటిఆర్ కాలనీ ప్రజలు ఆర్థికంగా బలపడి సుఖ సంతోషాలతో మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని చర్చిలో ప్రార్థనలు చేయించినారు.మెదక్ చర్చికి వెళ్లిన వారిలో కోండ్ర ఎల్లయ్య కుమార్తె చావటి వెన్నెల, చెల్లెలు ఇంద్రకంటి సరిత,జగజ్జీవన్ రామ్ కాలనీ మహిళా అధ్యక్షురాలు బొడ్డు మంగమ్మ, వెంకన్న పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్**



బచ్చన్నపేట నవంబర్23 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలం అలింపూర్ గ్రామము లో మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ అద్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వామ్ తలపెట్టిన ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణి చేశారు అయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కు పనిచేస్తుంది, రెండు వందల యూనిట్ల కరెంట్ ఫ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లాంటి సంక్షేమ పథకాలు ఇస్తుందన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షలు పాకాల కరుణాకర్, యాదగిరి ఏపీఎం రవి,సి ఏ లు సదానందం, నర్సిములు, వి ఓ ఏ లలిత, గ్రామైక్య సంఘం అధ్యక్షులు స్వర్ణలత, భాగ్యమ్మ, స్వాతి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు

**- ఎంపీడీవో విజయ**



దంతాలపల్లి,నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ ఆధ్వర్యంలో ఆదివారం పుట్టపర్తి సాయిబాబా 100 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీనులకు అండగా ఆపదలో ఆదుకుంటూ భగవాన్ సత్యసాయిబాబా తన జీవితాన్ని పేదలకే అంకితం చేసిన తీరు ఆదర్శనీయం అన్నారు. ప్రేమించండి.... ప్రేమను పొందండి అంటూ ప్రపంచానికి ప్రేమ సంకేతం ఇచ్చి అందర్నీ ప్రేమ జగత్తులోకి తీసుకుపోయారని, నీకు ఈ దేశం ఏమి ఇచ్చింది అని కాకుండా, ఈ దేశానికి నేను ఏమి ఇచ్చాను అనే తత్వం భావాలు కనిపిస్తుందని, సేవ భావనే జీవన విధానంగా మార్చుకొని కోట్లాదిమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్ పాషా, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్,సృజన, భూలక్ష్మి నాయకులు లింగారెడ్డి,రాములు పాల్గొన్నారు.

# జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం



## - స్వేరో జిల్లా అధ్యక్షుడు భాషపంగు మహేందర్

దంతాలపల్లి,నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య):జ్ఞాన సమాజ నిర్మాణమే ధ్యేయంగా గురుకులాల సంక్షేమం కోసం పని చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు,స్వేరోస్ ప్రతిజ్ఞ దివస్ ని ఆదివారం పెద్దముప్పారం అమ్మ ఒడి ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బాషపంగు మహేందర్ మాట్లాడుతూ






నిరంతరం అణచివేతలకు గురవుతున్న జాతుల అభ్యున్నతిని కాంక్షిస్తూ,ఆ జాతులను జ్ఞాన సమాజం వైపు నడిపించేందుకు నిత్యశ్రామికుడు, సంక్షేమ గురుకుల విద్యాసంస్థల మాజీ కార్యదర్శి, ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ నెట్వర్కు అంకురార్పణ చేశారని,వేల ఏండ్లుగా పరాజితులుగా,బాధితులుగా మిగిలిపోయిన జాతులను విజయ తీరాల వైపు నడిపించాలనే దృఢ సంకల్పంతో ఈ నెట్వర్క్ ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దర్శనాల ఉమేశ్ స్వేరో,ఇండ్ల వెంకటేశ్వర్లు స్వేరో,చందు స్వేరో,నగేష్ మిడతపల్లి, అజిత్, సురేష్, నాగేష్, రవికిరణ్,అశోక్ స్వేరో పాల్గొన్నారు.

# మోషన్ టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన

- పరీక్షకు 800 మంది విద్యార్థులు హాజరు
- డిసెంబర్ 1న ఫలితాలు
- వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చైర్మన్ మోషన్ జూనియర్ కాలేజీ

హసన్పర్తి, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య) హన్మకొండ నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం మోషన్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు దాదాపు 800 విద్యార్థులు హాజరైయ్యారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. దేశంలోని ఐఐటీ, నీట్ కోచింగ్ కు అగ్రగామి విద్య సంస్థ ఆయన కోటా రాజస్థాన్ మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ దేశ వ్యాప్తంగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని దేశ వ్యాప్తంగా వీరిలో 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, 2 కోట్ల 50 లక్షల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు, అలాగే హన్మకొండ సెంటర్ నుండి మెరిట్ సాధించిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య తో పాటు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి లాప్ టాప్, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఐపాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పరీక్ష ఫలితాలు డిసెంబర్ 1వ తేది ప్రకటించనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, పాఠక్,సురేందర్, మిథున్, కాలేజీ సిబ్బంది రాజు, రమేష్,లక్ష్మణ్, సుమన్,మౌనిక, ఉమ, కుమార్, నాగరాజు,సురేందర్, మనోహర్,వెంకట్, రంజిత్,అనిల్, సంతోష్,రవీందర్ పాల్గొన్నారు.






# మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు మౌలిక వసతులు కల్పించి ఇంటి నెంబర్లు కేటాయించాలి

## - ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డికి సిపిఎం వినతి పత్రం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్) : జనగామ పట్టణంలో ఐదో వార్డులో మూడో విడత ఇందిరమ్మండ్లకు మౌలిక వసతులు కల్పించి ఇంటి నెంబర్లు కేటాయించాలని సిపిఎం పార్టీ బృందం చామల కిరణ్ కుమార్ రెడ్డి బోనగిరి ఎంపీ ని ఆదివారం గచ్చిబౌలి తన నివాసంలో కలిసి విడతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మోక కనక రెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జనగామ పట్టణంలో 2012 2013 సంవత్సరంలో జనగామ పట్టణంలోని ఇండ్లు లేని పేదలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి శామీర్పేట శివారు భూములలో పట్టాలు ఇవ్వడం జరిగింది అక్కడ 550 మంది 80 గజాల్లో ఒక్కొక్క రూము వేసుకోవడం జరిగింది వీటికి తక్షణమే జనగామ పట్టణ ఐదో వార్డ్ లో కలుపుతూ ఇంటి నెంబర్లు వేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొన్నారు.

# సింగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

## -సపవత్ రాందాస్ నాయక్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 23.బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ సహకారంతో సింగారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సపవత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు పంపిణి చేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు బానోత్ అనూష 17 వేలు,గుగులోత్ ఆమర్ సింగ్ 22 వేలు,గుగులోత్ కుమారి 11 వేలు రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్,మాజీ ఎంపిటిసి గంగావతి గోపాల్ నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకుపల్లి రవి,గుగులోత్ అమర్ సింగ్,బదవత్ లాల్యా నాయక్ గూగులోత్ బద్రు నాయక్,గూగులోత్ మంగీలాల్ నాయక్,కుర్సం రవి, చుంచు బాలరాజు,బానోత్ భిక్కు నాయక్,గూగులోత్ మహేష్ నాయక్, గుగులోత్ రమేష్ నాయక్,చుంచు భానుచంధర్,సపవత్ సంతోష్, గంగవత్ శంకర్,బాధవత్ గణేష్,గోన్య మురారి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



బచ్చన్నపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలంలోని చిన్న రామ చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు కళ్లెం రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మహిళలలు అన్ని రంగాల్లో రాణించాలని దానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు రాబోవు స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళ రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి ,జిల్లా రైతు కోఆర్డినేటర్ పిన్నింటి నారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, కరుణాకర్ రెడ్డి, కాసర్ల కరుణాకర్, మాజీ సర్పంచ్ పిన్నింటి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# సేవా మార్గానికి ప్రతిరూపం సత్యసాయిబాబా

- సత్య సాయి మార్గం అనుసరణీయం
- సత్య సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రైండర్లు పంపిణీ
- మాజీ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత నాయక్



మహబూబాబాద్, నవంబర్ 23మేజర్ న్యూస్ (సూర్య): శాంతి,ప్రేమ, స్వచ్ఛమైన సేవకు శ్రీ సత్య సాయిబాబా ప్రతిరూపమని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత నాయక్ నాయక్ అన్నారు .ఆదివారం శ్రీ భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్లో శ్రీ భగవాన్ సత్యసాయిబాబా జయంతి సందర్భంగా నిరుపేదలకు దుస్తులు, కుట్టుమిషన్లు, గ్రైండర్లను పంపిణీ చేశారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యసాయి బాబా తన జీవన ప్రస్థానంలో సత్యం,ధర్మం, శాంతి ప్రేమలనే విలువలను బోధిస్తూ, మానవాళిని విలువైన జీవన మార్గం వైపు ప్రయారింపజేశారని అన్నారు. ఆధ్యాత్మిక బోధనలతో, జ్ఞానాంధాకారాన్ని పారదోలుతూ భక్తి కోటలో చైతన్య కాంతులు నింపారని, ప్రేమను పంచే ప్రేమ మూర్తిగా సేవకు ప్రతిరూపంగా ఉచితంగా మంచినీరు, విద్య ,వైద్య సేవలను అందించి సేవా ప్రధాతగా కీర్తి గడించారని కొనియాడారు. అంతేకాకుండా కులం, మతం, ప్రాంతం, దేశాలకు అతీతంగా బాబా మానవత్వాన్ని చాటి చెప్పారని అన్నారు బాబా ప్రపంచమంతా ప్రేమను పంచారని లక్షలాది మందిని సేవ మార్గంలో నడిపించారని పేర్కొన్నారు. అనంతరం శ్రీ సత్య సాయిబాబా శోభా యాత్ర మానుకోట పురవీధుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,కేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ పర్కాల శ్రీనివాస్ రెడ్డి,ముత్యం వెంకన్న గౌడ్, మహబూబ్ పాషా,మానాది రాజేష్,బాణోత్ రాము నాయక్,బండమీద సంపత్,సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి,సత్య సాయి సేవ ట్రస్ట్ బాధ్యులు మాదారపు నాగేశ్వర రావు, మాదార ప్రదీప్, మాదాపూర్ భాస్కర్, పులి పాటి రాజగోపాల్, ఇమ్మడి చంద్రప్రకాష్, కృష్ణ మూర్తి,వందనం కమల్ ,బొడ్ల వెంకటప్పయ్య, రాము,ప్రణి, ఉపేందర్, ప్రజలు పాల్గొన్నారు.





# ముల్కనూర్‌లో నేడు రాజ్యాంగ సదస్సు

## - సదస్సును విజయవంతం చేయాలని జేఏసీ పిలుపు

భీమదేవరపల్లి, నవంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య): భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో నేడు ముల్కనూర్‌లో రాజ్యాంగ సదస్సు నిర్వహించనున్నట్లు జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి తెలిపారు. వెంకట సాయి గార్డెన్స్‌లో ఉదయం ప్రారంభమయ్యే ఈ సదస్సుకు విద్యార్థులు, ప్రజాస్వామ్య పోరాటకారులు, దళిత–బహుజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయ, ఉద్యోగి, మహిళా సంఘ ప్రతినిధులు పెద్దఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు. సదస్సులో భారత రాజ్యాంగ విశిష్టత, ప్రాథమిక హక్కులు, విధులు, రాజ్యాంగ సభల నిర్మాణంపై నిపుణుల చర్చలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ వక్తలుగా డాక్టర్ సుదర్శన్, లా కళాశాల ప్రిన్సిపాల్ అంబటి నాగయ్య, కేయూ టీవీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొననున్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, 12 షెడ్యూల్లు, 448 అధికరణలు, 25 భాగాలతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేలా రూపొందించబడిందని కవ్వా లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రాథమిక హక్కులు పౌరుల స్వేచ్ఛలను రక్షిస్తే, ప్రాథమిక విధులు సమాజ నిర్మాణంలో బాధ్యతలను నిర్దేశిస్తాయని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై అవగాహన పెరగడం ప్రజాస్వామ్య విలువలను మరింత బలపరిచే దిశగా కీలకమని, ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు తప్పనిసరిగా ఈ సదస్సు ద్వారా జ్ఞానం సంపాదించాలని జేఏసీ నాయకులు సూచించారు. సదస్సును విజయవంతం చేయడం ద్వారా రాజ్యాంగ పరిరక్షణ, ప్రజా సంక్షేమ భావాలు మరింతగా ప్రజల్లో బలోపేతమవుతాయని కవ్వ లక్ష్మారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# నూతన అధ్యక్షురాలుకీ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్) : జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులులైనా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగామ డిసిసి అధ్యక్షులని కలసి వారు జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ అభిగౌడ్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పిట్టల సతీష్, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, నరసింహులు తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు

# భీమదేవరపల్లి మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు విడుదల

- గ్రామాల వారీగా కేటగిరీలు స్పష్టీకరణ
- అభ్యర్థుల్లో నూతన ఉత్సాహం!

భీమదేవరపల్లి, నవంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య): రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భీమదేవరపల్లి మండలంలోని సర్పంచ్ పదవుల రిజర్వేషన్లను అధికారులు ఆదివారం ప్రకటించారు. తుది రిజర్వేషన్ జాబితా వెలువడడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి పెరిగింది. గ్రామాల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, సాధారణ కేటగిరీలను స్పష్టంగా పేర్కొంటూ విడుదల చేసిన తాజా జాబితా స్థానిక రాజకీయ వాతావరణాన్ని ఉత్కంఠ భరితంగా మార్చింది. ఎస్సీ రిజర్వేషన్ కింద గట్లనర్సింగపూర్(ఎస్సీ జనరల్), కొత్తకొండ (ఎస్సీ మహిళా), కొత్తపల్లి (ఎస్సీ జనరల్), రాంనగర్ (ఎస్సీ జనరల్), వంగర (ఎస్సీ మహిళా) గ్రామాలను చేర్చారు. ఎస్టీ రిజర్వేషన్ కింద చంటయ్యపల్లి (ఎస్టీ మహిళా), వీరభద్రనగర్ (ఎస్టీ జనరల్)ను ఖరారు చేశారు. బీసీ రిజర్వేషన్ కింద బొల్లోనిపల్లి (బీసీ మహిళా), కొప్పూర్ (బీసీ జనరల్), మాణిక్యపూర్ (బీసీ మహిళా), రసూల్ పల్లి (బీసీ జనరల్), సాయినగర్ (బీసీ జనరల్) గ్రామాలు ఉన్నాయి. సాధారణ కేటగిరీ అన్ రిజర్వ్‌డ్‌లో భీమదేవరపల్లి, ధర్మారం, ఎర్రబెల్లి, గాంధీనగర్, గొల్లపల్లి, ముల్కనూర్, విశ్వనాథ కాలనీ గ్రామాలు చోటు చేసుకున్నాయి. మహిళా రిజర్వేషన్ కింద మల్లారం, ముస్తాపూర్, ముత్తారం, రంగయ్యపల్లి, రత్నగిరి, వీర్లగడ్డ తండా గ్రామాలను అధికారులు ప్రకటించారు. రిజర్వేషన్ల ప్రకటన వెలువడిన వెంటనే సర్పంచ్ ఆశావహులు తమ తదుపరి ఎన్నికల వ్యూహాలను రూపు దిద్దుకుంటున్నారు. గ్రామాల్లో రాజకీయ చర్చలు ముమ్మరం కాగా, ప్రాతినిధ్య హక్కుల కోసం పోటీ పడేఅభ్యర్థులలో కొత్త ఆశలు ఉప్పొంగుతున్నాయి.




# శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజల పైన ఉంటాయి

## - ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య చెన్నరావుపేట మండలం కోనాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరై విగ్రహ పునః ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ..ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల పైన కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు ..గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ..ఈ కార్యక్రమంలో వీరి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు జిల్లా కార్యదర్శి మాజీ ఎంపీపీ వర్కింగ్ ప్రెసిడెంట్లు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల కమిటీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిదులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# సర్వేనెంబర్ 356 గల పంట భూములకి పట్టా,పాస్ బుక్స్ రైతులకు అందించాలి

## - ఎంసిపిఐయు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్




చెన్నారావుపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య చెన్నారావుపేట మండల కేంద్రంలో (భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ) ఎం సిపిఐ యూ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.అనంతరం జన్ను రమేశ్ పాల్గొని మాట్లాడుతూ చెన్నారావుపేట , ఖాదర్ పేట , జోజిపేట , గ్రామాలలో ఉన్న 356 సర్వేనెంబర్ గల అసైన్మెంట్ భూములకు పట్టాలు చేసి పాస్ బుక్స్ రైతులకు అందించాలని అన్నారు.1971 సంవత్సరంలో అప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రలు ఏర్పాటు చేసి ఒక్కో రైతుకి నాలుగెకరాల 13 గుంటల వ్యవసాయ భూమి ఇచ్చి బావులు తవ్వించి వ్యవసాయం చేసుకొనుటకు ఎద్దుల బండి రైతులకు ఇచ్చి ,నివాసం ఉండుటకు ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చారు 1979,80 సంవత్సరంలో రైతు పాస్ పుస్తకాలు మంజూరు చేశారు.2001లో అసైన్మెంట్ కమిటీ ద్వారా ఆమోదించిన వందలాది ఎకరాల భూమి రైతులందరికీ లావుని పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేసారు. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలు, బ్యాంకు రుణాలు, రుణమాఫీ, సహకార సంఘాల నుంచి వచ్చే రుణాలు రైతులకు అందడం లేదని వీటికి పట్టాలు పట్టా పాస్ బుక్కులు లేవ్వని బ్యాంకులో నుంచి సహకార సంఘాల నుంచి ఎలాంటి రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు మారుతున్నాయి ప్రజా ప్రతి నిధులు,అధికారులు మారుతున్నారు కానీ ఇప్పటివరకు రైతులకు పట్టాలు చేయడం లేదని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భూభారతి ద్వారా 356 సర్వేనెంబర్ గల రైతుల పంట భూములకు పట్టాలు పాస్ బుక్స్.రైతులకు అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోరేమియా అబ్బదాసి అశోక్ , మొర్రి శ్రీను రాజిరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

## - ఇందిరమ్మ గృహప్రవేశంలో లబ్ధిదారుల్లో ఆనందం
## - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నారావుపేట, నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య. చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో ఏదగిరి ఉమా-లక్ష్మినారాయణ అనే లబ్ధిదారులు చెన్నారావుపేట మండలలో కేంద్రంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేయగా గృహప్రవేశానికి ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్దిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసి గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి శాలువా కప్పి ఘణంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,బొంత రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగోయ అశోక్, వెనుకతల ఇంద్రయ్య,ఇందూరి రాజు, అజ్మీర శ్రీను, ముదిగొండ బాబు,తాళ్లపెల్లి స్వామి, నరిగే చిన్న కొమురయ్య, ముదిగొండ కుమార స్వామి, నమిండ్ల నర్సయ్య,నియోజకవర్గ నాయ కులు,మండల కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# గౌతం మోడల్ స్కూల్ విద్యార్థుల దశావతారం

## - ప్రొఫెషనల్ డేలో వివిధ గెటప్ లతో అదరగొట్టిన చిన్నారులు







జనగామ జిల్లా సూర్య ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్): జనగామ లో గౌతమ్ మోడల్ స్కూల్ ప్రొఫెషనల్ డే లో అలరించిన చిన్నారులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు, గ్రామంలో పొలిటీషియన్ హడావుడి ,పీటీ అవతారం ఒకరు ,అందరినీ తన కెమెరాలో బంధిస్తూ ఇంకొకరు, ఇలా విచిత్ర పాత్రలన్నీ ఒకే చోట కనువిందు చేశాయి. జనగామలోని గౌతమ్ మోడల్ స్కూల్లో ప్రొఫెషనల్ డే నిర్వహించారు. ఇందులో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ వేషధారణలతో వారు ఆకట్టుకున్నారు. పొద్దున్నే వ్యవసాయ పనులకు పోతున్న మహిళా రైతు కూలీలా, రాజకీయ నాయకుడిలా ఒకరు, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్గా, పీఈటీ మాస్టర్గా, అధికారులుగా మరికొందరు గెటప్ల వేసి ఆకట్టుకున్నారు. ఒకే చోట చిన్నారులు ఇలా వివిధ పాత్రల్లో కనిపించడంతో స్కూల్లో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పంచాయతీ పోరు మొదలైంది జోరు

## - పల్లెల్లో ఊపందుకున్న ఎన్నికల సందడి
## - ఎన్నికలు ఎత్తుగడల్లో ప్రధాన రాజకీయ పార్టీలు
## - అభ్యర్థుల్లో నూతన ఉత్సాహం



లింగాలఘణపురం నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామ పంచాయితీల్లో సర్పంచుల రిజర్వేషన్లు ఖరారుకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దానికి అనుగుణంగా సర్పంచ్ రిజర్వేషన్లు ఎస్టీలకు సంబంధించి 2011 జనాభా లెక్కలు, ఎస్సీలకు సంబంధించి 2011 జనాభా లెక్కలు, బీసీలకు సంబంధించి 2024 కులగణన (ఎస్ఈపీసీ) - 2024 సర్వే ప్రకారం లింగాలఘణపురం మండలనికి సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్ ఇలా ఉన్నాయి. ఎస్టి జనరల్ 1,ఎస్సీ మహిళ 2,ఎస్సీ జనరల్ 3, బీసీ మహిళ 2, బిసి జనరల్ 2,జనరల్ మహిళ 5,జనరల్ 6,ఎస్టీ జనరల్ కిష్టగూడెం. ఎస్సీ జనరల్ నెల్లుట్ల,చీటూరు,సిరిపురం. ఎస్సీ మహిళ నేలపోగుల,గుమ్మడవెల్లి. బిసి జనరల్ కుందారం ,వడ్డిచెర్ల. బిసి మహిళ ,జీడికల్ ,నాగారం. జనరల్ కొత్తపల్లి,నవాబుపేట,పటేల్ గూడెం,బండ్లగూడెం,రామచంద్ర గూడెం,మాణిక్యపురం. జనరల్ మహిళ వనపర్తి, లింగాలఘనపురం, కళ్ళెం, ఎనెబావి, మంతోనిగూడెం. లింగాలఘణపురం మండలనికి సంబందించిన సర్పంచ్ రిజర్వేషన్స్ ఈ విదంగా ఖరారయ్యాయి.రిజర్వేషన్ల ప్రకటన వెలువడిన వెంటనే సర్పంచ్ ఆశావహులు తమ తదుపరి ఎన్నికల వ్యూహాలను రూపుదిద్దుకుంటున్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధు పాక ఎల్లయ్య
- అంబేద్కర్ నూతన మండల కమిటీ ఎన్నిక
- నియామక పత్రం అందుకున్న మంచాల హరీష్



చెన్నారావుపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయ ఆవరణంలో నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో మాదారపు మాణిక్యం అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం సమావేశం కావడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు పాక ఎల్లయ్య, జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి హాజరై నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వారిలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులుగా మంచాల హరీష్, ని ప్రధాన కార్యదర్శి మేకల చందు,ఉపాధ్యక్షులు మంద చిన్ను, ఆకులపల్లి రవి,సాదరాజు,కోశాధికారి దిలీప్ ,కార్యదర్శులు బరిగెల మహేష్,రూపిక నటరాజ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ భారతదేశానికి అత్యంత బలమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రతి అంబేద్కర వాది కృషి చేయాలని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను ప్రతి పౌరుడు సాధించుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి పట్టుదల భారతదేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్క పౌరుడికి వివరించి అంబేద్కర్ వాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నవంబర్ 26 తారీకు భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని సంబంధించిన కరపత్రాన్ని అందరి సమక్షంలో విడుదల చేయడం జరిగింది. సోమవారం జరగబోయే రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని ప్రతి ఒక్క గ్రామాన అంబేద్కర్ వాదులు ఘనంగా జరుపుకోవాలని అలాగే చెన్నారావుపేట నూతన కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందెల అరుణ్ కుమార్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిట్యాల బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, బర్ల దేవదాస్, కన్వినింగ్ కమిటీ బాధ్యులు ముఖ్య సలహాదారులు సాదు నరసింగరావు, రూపిక శ్రావణ్ కుమార్,సునీల్ కుమార్,మంచాల సదయ్య,మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి, ఆకలపల్లి ఉప్పలయ్య, రూపిక సుమన్,నవీన్ బాలజోజి, ఒంటరి రాములు,వివిధ గ్రామాల అంబేత్కర్ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.



## గౌడ కమ్యూనిటీ హాల్ భవనం భూమి పూజ







లింగాలఘణపురం నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలగణపురం మండలం సిరిపురం గ్రామంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి ,కడియం కావ్య ఎంపీ నిధుల సౌజన్యంతో మంజూరి అయిన గౌడ కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివకుమార్, జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ నీలం మోహన్, మాజీ ప్రతి ప్రతినిధిలు, పార్టీ ప్రతినిధులు గౌడ కమ్యూనిటీ సోదరులు తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్): ఇటీవల మరణించిన ఇల్లందుల మహేందర్ కుటుంబానికి జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ పెద్ద మనసు చాటుకుంది. సొసైటీ సభ్యులు ఈ కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సహాయంలో భాగంగా, సొసైటీ తరఫున వారికి 25 కేజీల బియ్యం బ్యాగును విరాళంగా అందించారు. మహేందర్‌కు భార్య ప్రభావతి, పిల్లలు లీనా, శివ, వర్షిణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బింగి విజయ, లింగమూర్తి, మేఘమాలా, ఎల్లమ్మ, లక్ష్మిలతో పాటు సొసైటీ ముఖ్య సభ్యులైన దూసారి ధనలక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ సేవలను స్థానికులు, పలువురు ప్రముఖులు అభినందించారు

## వైభవంగా సత్యసాయిబాబా శోభాయాత్ర

సాయిబాబా,అల్లా, పూజారి వేషధారణలో చిన్నారులు





మహబూబాబాద్ నవంబర్ 23మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ భగవాన్ సత్య సాయి బాబా దివ్య అనుగ్రహంతో ప్రేమ సందేశాన్ని ప్రచారం చేస్తూ భక్తులను కదిలించిన ప్రత్యేక కార్యక్రమం సత్య సాయి బాబా శోభాయాత్ర భక్తులు ప్రజలు చేస్తూ స్వామివారిని స్మరించుకుంటూ పట్టణ పురవీధుల గుండా అత్యంత వైభవంగా స్వామివారి శోభయాత్ర నిర్వహించారు.ఏ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవంలో భాగంగా ఈ ప్రేమ రథయాత్ర నిర్వహించబడిందన ట్రస్టు నిర్వాకులు పేర్కొన్నారు. ఈ శోభాయాత్రలో మహిళల మహిళల కోలాటాలు,న్యాత్యాలు,చిన్నారులు శ్రీ సత్య సాయి బాబా రూపంలో, అల్లా రూపంలో, పూజారి రూపంలో చిన్నారుల వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

- సిరిపురంలో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన
- మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి





లింగాలఘణపురం నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం సిరిపురం గ్రామంలో పర్యటించిన లింగాలఘణపురం మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరి అయిన లబ్దిదారులు బూడిద మౌనిక ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మంచి నాణ్యతతో నిర్మించుకొని ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని సధ్వినియోగం చేసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివకుమార్, జీడికల్ దేవస్థానం చైర్మన్ శ్రీ ఏలే మూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ నీలం మోహన్, మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు గ్రామస్థులు ఉన్నారు.